విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా



యువజనోత్సవాల్లో జిల్లా ప్రతిష్టను చాటాలి: మంత్రి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: జాతీయ స్థాయిలో నెల్లూరు జిల్లా కీర్తి ప్రతిష్టలు రెపరెపలాడేలా జిల్లాలోని విద్యార్థులందరూ యువజన ఉత్సవాల్లో తమ సత్తా చాటాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నెల్లూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర కస్తూర్బ కళాక్షేత్రంలో యువజన సర్వీసుల శాఖ, సెట్నల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భావి భారత నిర్దేశకులు యువతేనని, ఆ దిశగా యువశక్తి దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వారసత్వం అంటే తల్లిదండ్రులు మనకు ఇచ్చిన ఇంటి పేరు కాదని, మన భారతదేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడమే నిజమైన వారసత్వమని మంత్రి చెప్పారు. జిల్లా స్థాయిలో నిర్వహించే అన్ని పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయస్థాయి యువజన ఉత్సవాల్లో నెల్లూరు జిల్లా ఖ్యాతిని ఇనుమడింప జేయాలన్నారు. జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఈ పోటీల్లో పాల్గొని రాణించాలని ఆమె ఆకాంక్షించారు. ముందుగా సెట్నల్ సీఈవో పుల్లయ్య యువజన ఉత్సవాల్లో భాగంగా జానపద గీతాలు, నృత్యాలు, కూచిపూడి, భరతనాట్యం, హిందుస్థాని, వీణ, సితార, మృదంగం, ఫ్లూట్, గిటార్ మొదలైన అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో విజేతలైన వారు రాష్ట్రస్థాయి పోటీలకు, రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారు వచ్చే సంవత్సరం జనవరిలో నిర్వహించే జాతీయ స్థాయి యువజన ఉత్సవాల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. తొలుత యువజన ఉత్సవాలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ అంశాలపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో వెంకటనారాయణమ్మ, సెట్నల్ సీఈవో పుల్లయ్య, జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి, సమాచార శాఖ డిడి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకటయ్య పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సంక్షేమ పథకాలు: మంత్రి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సమాజంలో ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు సాధారణ వ్యక్తుల్లా జీవనం సాగించేందుకు రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వారికి అన్ని రకాల చేయూత అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మాత్యులు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న భవిత కేంద్రాలలో గల ప్రత్యేక అవసరాలు గల 394 మంది పిల్లలకు 19.07 లక్షల రూపాయల విలువగల 6 రకాల ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు సంబంధించి ఇలాంటి కార్యక్ర మాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చిన్న చిన్న లోపాలతో పుట్టిన పిల్లలకు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. వారు కూడా సమాజంలో సాధారణ వ్యక్తుల్లా జీవనం సాగించేందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. ప్రత్యేకించి చదువుకున్న వయసులో వీరికి అండగా నిలిస్తే భవిష్యత్ లో సాధారణ వ్యక్తులతో పోటీపడి వారికంటే మిన్నగా సమాజం లో జీవనం సాగించే అవకాశం కలుగు తుందన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు వైద్య శిబిరాలు, శస్త్ర చికిత్సలతో పాటు ఉచితంగా ఉపకరణాలను అందిస్తున్నామన్నారు. వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, రోలటర్, సి.పి. చైర్స్, వినికిడి సహాయ పరికరాలు, ఉతకర్రలు మొత్తం ఆరు విభాగాలకు సంబంధించి 394 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఈ రోజు సమగ్ర శిక్ష అధ్వ ర్యం లో ఉపకరణాలను అందించడం ఎంతో సంతోషక రమన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు సానుభూతి కంటే వారికి అండగా వుంటూ వారి అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తోడ్పా టు అందించాలన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని, ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు అధిక మొత్తంలో పింఛన్ ఇస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో దివ్యాంగులకు, వారిలో దివ్యాంగులం అనే భావం రాకుండా అందరితో సమానంగా చూడవల్సిన బాధ్యత మనపై వుందన్నారు. వారి సంక్షేమానికి మరింత చేయూత అందించేందుకు, వారికి అవసరమైన ఉపకరణాలను గుర్తించడానికి రానున్న రోజుల్లో గ్రామ, మండల స్థాయిలో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహించి వారి భవిష్యత్ కు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మానాధ్, జడ్పీ సీఈఓ చిరంజీవి, విద్యా శాఖ జాయింట్ డైరెక్టర్స్ రామలింగం, సుబ్బారావు, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సిహెచ్ ఉషారాణి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏ.డి నగరాజకుమారి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజు నౌకలోకి అనుమతి

విశాలాంధ్ర- ముత్తుకూరు: ఆదోని కృష్ణపట్నం పోర్టు లో లంగరు వేసిన ఐఎన్ఎస్ సుకన్య నౌకలోకి రెండో రోజైన శనివారం మధ్యాహ్నం వరకు పోర్టు అధి కారులు సందర్శకులకు అనుమతినిచ్చారు. ఇండియన్ నావిగేషన్ కు చెందిన పోర్టుకు గురువారం రాత్రి చేరుకుంది. దీంతో ఒక్కరోజు మాత్రమే సందర్శకులకు అనుమతి అంటూ ఫోర్ట్ అధికారులు చెప్పడంతో జిల్లా వ్యాప్తంగా అనేకమంది సందర్శకులు దానిని చూసేందుకై తొలిరోజు సుమారు పదివేల మంది రాగ, రెండవ రోజైనా శనివారం మధ్యాహ్నం వరకు అనుమతి ఇవ్వడంతో పోర్టులో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు అలాగే సందర్శకులు కొంతమందికి అనుమతి ఇవ్వడంతో సుమారు రెండవ రోజున 5000 మంది వరకు ఈ నౌకలోకి వెళ్లి నౌక ఏ విధంగా పనిచేస్తుంది, యుద్ధం వచ్చిన ప్పుడు ఎలాంటి పరికరాలు, ఏ విధమైన ఆయుధాలు ఎలా ఉపయోగిస్తారు అన్న విషయాలను న్యావి అధికారులు అడిగి సంఘర్షణలు తెలుసుకున్నారు. సందర్శకులకు పోర్ట్ యాజమాన్యం బిస్కెట్స్, నీళ్ల సరఫరా చేశారు. అయితే మధ్యాహ్నం 12 గంటల పైన వచ్చిన వారిని అనుమతించక పోవడంతో కొందరు నిరాశరగాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే శుక్రవారం కూడా కొందరు సందర్శకులను నౌకులోకి అనువదించకుండా కేవలం కోర్టులోనే కొన్ని ప్రదేశాలను బస్సులోనే ఉంచి చూపించి తిరిగి తీసుకురావడంతో వారి నిరాశకు గురైన సంఘటన జరిగింది. అయితే నౌకను చూసేందుకు వచ్చిన సందర్శకులు గంటలకు నిలవాల్సిన పరిస్థితి నెలకొంది.

టిడిపి విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-కందుకూరు: మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో, రాష్ట్ర పార్టీ విస్తృత స్థాయి సమావేశం శనివారం జరిగింది.కందుకూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు దివి శివరాం సమా వేశానికి హాజరయ్యారు.వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లి వివరించాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ నేతలకు సూచించారు. ఇందుకోసం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ అనే పేరుతో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారని, త్వరలో కందుకూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.

దిశ చట్టం, మహిళా సాధికారికత పై చర్చ

విశాలాంధ్ర- వివవలూరు: మండల కేంద్రమైన విడవలూరు గ్రంథాలయంలో శనివారం 6 వరోజు ,గ్రంథాల ఉద్యమంలో భాగంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు దిశ చట్టం, , మహిళ సాధికారికత పై అవగాహన, లైబ్రేరియన్ ఏ. నిరూప ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు చాలా ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దిశా చట్టం పై, అవగాహన, మహిళా సాధికారికత పై దిశ పోలీసు వారు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యులుగా ఎస్సై భాస్కర్ బాబు, శ్రీలేఖ రమ్య, రూప, ఎన్జీవో శేఖర్ పాల్గొన్నారు.

అట్టహాసంగా సీఎం కప్ సెలక్షన్స్

విశాలాంధ్ర-కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృష్ణాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాలు జరుపుతున్న సందర్భంగా కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి సహకారంతో ఈ రోజు కందుకూరు నియోజకవర్గం సీఎం కప్ కబాడీ, వాలీబాల్, క్రికెట్ జట్ల ఎంపిక టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్ నందు స్పోర్ట్స్ అథారిటీ నెల్లూరు వారి ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సెలక్షన్లు డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, స్పోర్ట్స్ అథారిటీ కోచ్ కోటయ్య గారు ప్రారంభించారు. నియోజకవర్గంలోని క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేశారు. ఇక్కడ సెలక్షన్ కాబడిన క్రికెట్ జట్టు ఈనెల 28వ తేదీన నెల్లూరు స్పోర్ట్స్ స్టేడియంలో జిల్లాస్థాయిలో పాల్గొంటారు. అదేవిధంగా కబడ్డీ.. వాలీబాల్ జట్లు 29వ తేదీన అదే ప్రాంగణంలో పోటీలలో పాల్గొంటారు. వివిధ ప్రాంతాల నుండి 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అదేవిధంగా వ్యాయామ ఉపాధ్యాయులు కరుణాకర్,ఐజాక్, నాగరత్నం, రాజ్య లక్ష్మి, ఆదిలక్ష్మి ,సుబ్రహ్మణ్యం, జీవన్ కుమారు, రవీంద్ర , సీనియర్ కబాడీ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు: డిసెంబర్ 7, 8, 9 తేదీలలో జరుగు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని స్థానిక దివి లింగయ్య నాయుడు పార్కు వద్ద మున్సిపల్ కార్మికుల ఉద్దేశించి ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరు మామిళ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలోనే 60 వేల మంది మున్సిపల్ కార్మికులు వారికి రావలసిన రాయితీలు కనీస వేతన చట్ట ప్రకారం వేతనాలు అనేక డిమాండ్లతో ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు చేసి నేడు ప్రకాశం జిల్లా ఒంగోలు రాష్ట్ర ఐదవ మహాసభలను జరుపుకుంటున్నామని ఇందుకు కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని భవిష్యత్తు ఉద్యమాలకు నాంది పలకాలని ఎన్నికల హామీల్లో భాగంగా కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి కార్మికులు చేసిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ భవిష్యత్తు ఉద్యమాలకు ఈ మహాసభ వేదికబోతుందని కావున ప్రతి కార్మికుడు ఆర్థికంగా, బాల ప్రదర్శన వలన కార్మికుల ఐక్యత చాటాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటి దాసు మాట్లాడుతూ డిసెంబర్ ఏడవ తేది జరిగే ప్రదర్శనలో కార్మికుల పాల్గొని ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి, నాయకులు బి సురేష్ బాబు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కే రవణమ్మ, పులి నాగేశ్వరరావు, మండ మహేంద్ర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

బ్రెస్ట్ ఫీడింగ్ రూము ప్రారంభం

విశాలాంధ్ర-కందుకూరు: ఆర్టీసీ డిపో ఆవరణలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ (తల్లులు తమ చంటి బిడ్డలకు పాలిచ్చు గదిని) శనివారం సాయంత్రం ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ గది నిర్మాణానికి సహకరించినటువంటి దాత దాతృత్వాన్ని ఆయన ప్రశంసించారు. అనంతరం ఆర్టీసీ గ్యారేజీ ఆవరణలో మామిడి మొక్కను లాంచ నంగా నాటారు. అనంతరం ఆర్టీసీ డిఎం. పెద్దన్న శెట్టితో ఎమ్మెల్యే మాట్లాడుతూ, కందుకూరు డిపో నుండి సుదూర ప్రాంతాలకు సకాలంలో, సౌకర్యవంతమైన ఆర్టీసీ బస్సులను నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేషన్): జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చక్రధర్ బాబు ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మరీ రివిజన్ ఆఫ్ ఎలెక్టోరల్ రోల్స్ 2023 లో భాగంగా శని, ఆదివారాల్లో క్యాంపెయిన్ డే ను ఏర్పాటు చేశామని అర్హులైన వారంతా నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కమిషనర్ హరిత సూచించారు. స్పెషల్ కాంపెయిన్ డే ను నిర్వహిస్తున్న స్థానిక వెంకటేశ్వ రపురం ఐ.టి.ఐ కళాశాలను కమిషనర్ అధికారులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్పెషల్ కాంపెయిన్ లో భాగంగా 117- నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గంలోని అందరు బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి నూతన ఓటర్ల నుంచి ఫారం 6,7,8 క్లెయిమ్ లను సేకరిస్తారని తెలిపారు. తే09-11-22దిన ప్రచురించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును బూత్ లెవెల్ అధికారుల వద్ద అందుబాటులో ఉంచామని, ఓటర్లు పరిశీలించుకుని ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కమిష నర్ సూచించారు. నూతన ఓటరు నమోదు, ఓటరు వివరాల మార్పు చేర్పులకై అవ సరమైన అన్ని ఫారాలు అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయని, ఓటర్లంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

మెడికల్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకం

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు గ్రామానికి చెందిన వనం రాజేంద్ర ప్రసాద్ కడప ప్రభుత్వ మెడికల్ కాలేజ్(రిమ్స్) లో ట్రాన్స్ ఫ్యూజియన్ మెడిసిన్ డిపార్ట్మెంట్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమి తులయ్యారు. చుంచులూరు గ్రామ రెవెన్యూ సహాయకులు వనం నరసింహులు కుమారుడైన వీరు ఎంబీబీఎస్ తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కాలేజీ లోనూ, ఎండి పంజాబ్ లోను చేశారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-కలిగిరి: ఉద్యోగుల సమస్య ల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని ఏపీ ఎన్జీవో వింజ మూరు యూనిట్ అధ్యక్షులు వెలుగోటి మధు పేర్కొన్నారు. మండల కేంద్రమైన వింజమూరులోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో శనివారం మూడు మండలాల తాలూకా అయిన వింజమూరు లో ఏపీ ఎన్జీవో వింజమూరు యూనిట్ పాలకవర్గం ఎన్నికలు నిర్వహిం చారు.ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఉదయగిరి ఏపీ ఎన్జీవో యూనిట్ అధ్యక్షులు బొమ్మ తట్టు శ్రీహరి, సహాయ ఎన్నికల అధికారిగా ఉదయగిరి తాలూకా యూనిట్ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్ వ్యవహ రించారు. ఈ ఎన్నికలకు పరిశీలకులుగా ఈ కరుణమ్మ పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో ఏపీ ఎన్జీఓ వింజమూరు యూనిట్ అధ్యక్షులు గా వెలుగోటి మధును నూతన పాలక వర్గం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నూతన పాలకవర్గం అధ్యక్షునిగా కలిగిరి మండల విస్తరణ అధికారి వి.మధు, ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా రాచూరి సురేష్, ఉపాధ్యక్షులుగా కే పద్మావతి, షేక్ సుభాని, ఏ. వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిలుగా వై. శేషాద్రి, డి. అజయ్ కుమార్, ఏ. దీప్తి, మహిళా జాయింట్ సెక్రటరీగా టి. పద్మావతి, కోశాధికారిగా షేక్. షఫీ ఎన్నికయ్యారు. సందర్భం గా నూతన పాలకవర్గాన్ని తాలూకా యూనిట్ పరిధిలోని ఉద్యోగులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వింజమూరు ఉప ఖజానా శాఖ అధికారి దయాకర్, ఇలియాజ్, ఉదయగిరి యూనిట్ ప్రధాన కార్యదర్శి రియాజ్, దయాకర్, మండల పరిధిలోని ఉద్యోగులు పాల్గొన్నారు.

ఓటర్ల నమోదులో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాపూరు: వెంకటగిరి నియోజక వర్గ పరిధిలోని బూతు నెంబర్ 54 లో కొత్త ఓట్లు నమోదు కార్యక్రమంలో శనివారం తిరుపతి పార్లమెంటరి టీడీపీ ఉపాధ్యక్షులు కొండ్లపుడి రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా కొండ్లపోడి మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో వెంకటగిరి నియో జకవర్గ పరిధిలోని బూతు నెం బర్ 54 నందు కొత్త ఓట్లు నమో దు కార్యక్రమంలో పాల్గొన్నామని తెలిపారు. వీరితో పాటు బూతు లెవల్ ఏజెంట్ కొండ్లపూడి శివ రెడ్డి, ఎస్సీ సెల్ రాపూరు మండల అధ్యక్షులు యలకచర్ల వేమ య్య బూతు నెంబర్ 54 బిఎ ల్ఓ హరి కృష్ణ కి ఫారం నెంబర్ 6 ను అందించారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతం

విశాలాంధ్ర- మనుబోలు: కార్తీక మాసం ఏకాదశి పర్వదినం సంద ర్భంగా స్థానిక విష్ణు దేవాలయంలో శనివారం సామూహిక సత్యనా రాయణ వ్రతం పూజలు వైభవంగా నిర్వ హించారు. ఆలయ అర్చకులు శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వాములకు వేకువజామున ప్రత్యేకంగా అలం కరించారు. అనం తరం సత్యనారాయణ స్వామి అలంకారంలో అలం కరించి కొలువు తీర్చారు. అనంతరం గణపతి పూజ నవగ్రహ పూజ నిర్వ హించిన అనంతరం సంప్ర దాయబద్ధంగా, శాస్రోక్తంగా దంపతులచే సామూ హికంగా వ్రత పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వ్రత పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం చేసారు.

పశువులలో ప్రబలుతున్న లంపి స్కిన్
-ఆందోళనలో పాడి రైతులు

విశాలాంధ్ర- మనుబోలు: మండలంలోని పలు గ్రామాల్లో పశువులకు లంపి స్కిన్ అంటు వ్యాధి ప్రబలతుండడంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. మండ లంలోని పిడూరు గ్రామంలో పలు పశువులకు లంపి స్కిన్ వ్యాధి బారినడ్డాయి. వీటి ద్వారా మరిన్ని అవులకు ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ వ్యాధి మనుషులకు కూడా సోకే ప్రమాదం ఉందంటూ కొందరు వదంతులు వ్యాపి స్తుండడంతో భయ భ్రాంతులకు గురతున్నారు. ఈ వ్యాధి మనుషులకు సోకే అవకాశం లేదని పశు వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ఇప్పటికే పశు వైద్య సిబ్బంది ఇప్పటికే గ్రామంలో ఉన్న అవులకు లంపి స్కిన్ వ్యాధి రాకుండా ముందుజాగ్రత్త తీసుకున్నారు. ఈ వ్యాక్సిన్ వేసే సమయంలో గ్రామంలో లేని పశువులకు, సుడి అవులకు వ్యాక్సిన్ ను రైతులు వేయించకపోవడంతో అవి ఈ వ్యాధి బారినపడ్డాయని పలువురు చెపుతున్నారు. ఈ వ్యాధి వచ్చిన పశువులు చనిపో తాయన్న భయంతో పాడి రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా వ్యాక్సిన్ వేసిన పశువులు కూడా ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర- ఉలవపాడు: 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు దిశ చట్టంపై వ్యాసరచన పోటీలు నిర్వహిం చారు. ఇందులో మొత్తం 185 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. వారం పాటు జరిగిన వివిధ రకాల సాంస్కృతిక కార్యక్ర మాలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు వేడుకలలో బహుమతులు అందజేస్తారు. ఈ వారం పాటు గ్రంథాలయానికి పంపించిన, పోటీలలో పాల్గొన్న భావి తరాల భవిష్యత్ కలిగిన విద్యార్థులకు పేరు, పేరునా కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం ఉదయం 10 గంటలకు జరగబోయే ముగింపు వేడుకలను కూడా జయప్రదం చేయాలని గ్రంథాలయ పాలకుడు డి.కోటేశ్వ రరావు కోరారు.

ప్రతీ శనివారం హౌసింగ్ డే: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొరేష న్): నవరత్నాలు పథకంలో భాగం గా పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొం దిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రతీ శనివారం "హౌసింగ్ డే" సమీక్షలు నిర్వహి స్తామని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. స్థానిక 53 వ డివిజన్ వెంకటేశ్వరపురంలోని జగనన్న కాలనీ లే అవుట్లను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ లబ్ధిదా రుల భాగ స్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. సచివా లయ అమెనిటీస్ కార్య దర్శులు లే అవుట్ల నిర్మాణ పనుల్లో పూర్తి స్థాయిలో విధులు నిర్వహి స్తూ, అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్తు, వీధి దీపాలు, మంచి నీరు, డ్రైన్లు, రోడ్డు మార్గా లు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్ర మం లో హౌసింగ్ విభాగం డి.ఈ, ఏ.ఈ, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మెరుగైన పారిశుధ్య నిర్వహణకు కృషి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- నెల్లూరు (కార్పొ రే షన్): వర్షాకాలపు స మ స్యలను దృష్టిలో ఉంచుకుని సచి వాలయాల్లో విధులు నిర్వ హిస్తున్న కార్యదర్శులు స్థానికం గా మెరుగైన పారిశుధ్య సేవలు అందించేం దుకు కృషి చేయా లని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 53 వ డివిజన్ వెంకటేశ్వ రపురం సచివాలయాన్ని కమిషనర్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమ పథకాల అమలు రికార్డులను, సిబ్బంది హాజరును పరిశీ లించి, సచివాలయం పరిధిలోని గృహాలు, కమర్షియల్ భవనా లన్నింటికీ చెత్త సేకరణ బిన్స్ పంపిణీ గురించి విచారించారు. కమర్షియల్, ఆస్థి పన్నులతో పాటు, ఇంటింటి చెత్త సేకరణకు యూజర్ చార్జీల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సచివాలయం కార్యదర్శులకు ఆదేశిం చారు. సచివాలయ కార్యద ర్శులంతా ప్రభుత్వం సూచించిన డ్రెస్ కోడ్ యూనిఫామ్ ప్రతిరోజూ తప్పక ధరించాలని కమిషనర్ సూచిం చారు. విధుల పట్ల నిబద్ధతతో వ్యవహరించి క్షేత్రస్థాయి వర కు ప్రజలకు సంక్షేమం అందేలా బాధ్యత వహించాలని కార్యదర్శు లకు కమిషనర్ సూచించారు.

మహావిష్ణువు, అయ్య ప్పస్వామి ఆలయంలో మకర పూజ

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మేజర్ పంచాయతీ లోని మద్దు ల మడుగు సమీపంలో వెలసిన మహావిష్ణువు, అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగ ణంలో అ య్యప్ప స్వామి మకరపూజ భజనలు, జ్యోతి,పేరుపెట్టారు బడి కార్యక్ర మాలు అత్యంత వైభవంగా నిర్వ హించారు. 10 మంది ఉభయదాతలతో మ ధ్యాహ్నం అన్నదానం, సాయం త్రం మకర పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు హర్షవర్ధన్ స్వామి మంత్రోచ్చారణలతో నిర్వహించారు. అయ్యప్ప స్వామికి, సుగంధ ద్రవ్యాలతో, తేనే, పాలు, నెయ్యి, చక్కెర, వివిధ రకాల పం డ్లు రసాలతో, కుంకుమ, విభూది, పలురకాల ద్రవ్యాలతో భయదాతలు అభిషే కాలు నిర్వ హించగా అయ్యప్ప స్వాములు, గోవింద స్వా ములు, భక్తులు స్వామి వారి అభిషేకాలను నేత్రానందగా దర్శిం చుకున్నారు. అనంతరం ఉభయదాతలను సన్మా నించారు. 18 సంవత్సరాలు అయ్యప్ప మాలదీక్ష బూని పూర్తి చెసుకోన్న గురు స్వాము లకు సన్మానించారు. స్వాములకు భక్తులకు తీర్థ,ప్రసాదాలు, బిక్ష పంపిణీ చేశారు.

చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన వైసీపీ

విశాలాంధ్ర- చిట్రగుంట: కర్నూలులో జరిగిన టీడీపీ బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలను మండల వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. బోగోలు మండలం వైకాపా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా అభివృద్ధి మూడు రాజధానులలో కర్నూలు ప్రాధాన్యతపై స్థానికులు ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన స్థాయికి తగినదికాదని హితవు పలికారు.

మెరిట్ స్కాలర్షిప్‌లు అందజేత

విశాలాంధ్ర-కందుకూరు: కెనరా బ్యాంక్ 117వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ,జిల్లా పరిషత్ బాలికల హైస్కూలు లొ ఎస్సీ,ఎస్టీ బాలికలకు మెరిట్ స్కాలర్షిప్ లను అందజేసినట్లు కెనరా బ్యాంక్ సీనియర్ మేనేజర్ టి.రాహుల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక బాలికలు ఉన్నత పాఠశాలలో ఐదు, ఆరు, ఏడు చదువుతున్న ముగ్గురు బాలికలకు ఒక్కొక్కరికి 2500 రూపాయలను, ఎనిమిది, తొమ్మిది, పది చదువుతున్న ముగ్గురు బాలికలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున అందజేసినట్లు ఆయన తెలిపారు.మొత్తంగా బాగా చదువుకుంటున్న ఆరుగురు బాలికలకు స్కాలర్షిప్ ను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ మేనేజర్ ఎం.ప్రదీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించాలి

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఆరు బయట మలవిసర్జన చేయరాదని వ్యక్తిగత మరుగుదొడ్లు ఉపయోగించి పర్యావరణ పరిరక్షణ చేయాలని ఈ ఓ పి ఆర్ డి ప్రసాద్ తెలిపారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని అనుమసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ హజరత్ అమ్మ ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్ల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్ కుమార్ సచివాలయ సిబ్బంది ఆశ వర్కర్లు వాలంటీర్లు పాల్గొన్నారు.

గుండె వైద్య సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - కావలి : అతి తక్కువ డబ్బులతో, అత్యాధునిక టెక్నాలజీతో, విశేష నైపుణ్యం ఉన్న సంఘమిత్ర హాస్పిటల్ లోని గుండె సంబంధిత వైద్య సేవలను వినియోగించుకోవాలని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ ప్రభాకర్ నాయుడు తెలిపారు. శనివారం కావలి హాస్పిటల్ నందు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్స్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ జైరామ పై కి గుండెవ్యాధుల శస్త్ర చికిత్సలో మంచి నైపుణ్యం, 27 సంవత్సరాల అనుభవం ఉన్నదన్నారు. ఇతర గుండె వ్యాధి హాస్పిటల్ లో ఆపరేషన్ అవసరం అయిన వారు ఒక నెల రోజులు వేచిఉండాలని, తదుపరి సర్జరీ చేస్తారన్నారు. కానీ, ఒంగోలు సంఘమిత్ర హాస్పిటల్ లలో అడ్మిట్ చేసుకొని వెంటనే సర్జరీ చేసి ప్రాణాలను కాపాడే నైపుణ్యం ఉందన్నారు. గుండె కోతతో పనిలేకుండా, 9 సెంటీమీటర్స్ తో రొమ్ము క్రింది భాగం లో బైపాస్ సర్జరీ, విజయవంతంగా చేస్తారని, ఆపరేషన్ అయిన తరువాత డాక్టర్, వారి బృందం బాధ్యతలు తీసుకొని డిశ్చార్జ్ అయ్యేంత వరకు జాగ్రత్తలు తీసుకొంటారన్నారు. ముఖ్యంగా డాక్టర్ జైరామ పై చిన్న పిల్లల నుండి, 90 సంవత్సరాల వృద్ధుల వరకు గుండె ఆపరేషన్ లు చేస్తారన్నారు. డాక్టర్ ఇప్పటివరకు 9000 మందికి వివిధ రకముల గుండె ఆపరేషన్ లు విజయ వంతంగా చేయడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా గుండె పోటు వచ్చిన వారికి అత్యవసరముగా, యాంజియోగ్రామ్ చేసి ఆపరేషన్ చేస్తారన్నారు. డాక్టర్ జయ్ రామ్ పై మాట్లాడుతూ ఎవరు కూడా భయపడకుండా, మన కావలి కి దగ్గర గా ఉన్న ఒంగోలు రమేష్ సంఘమిత్ర హాస్పిటల్ సేవలు అవసరం అయినవారు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కోరుకుంటున్నామన్నారు. మాకు సహకారం అందించిన ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడు కి ధన్యవాదములు తెలుపుకుంటున్నామని సంఘ మిత్ర హాస్పిటల్ డాక్టర్స్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు, కార్డియో తోరాసిక్, వ్యాసుకులర్ సర్జరి డాక్టర్ జయరామ పై, డాక్టర్ బికాష్ సాహు, డాక్టర్ ముకేశ్, డాక్టర్ శివ కుమార్, డాక్టర్ సుధీర్ కుమార్, డాక్టర్ హరి కుమార్ పాల్గొన్నారు.

గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర- సీతారాంపురం: సీతారామపురం మండలం సీతారామపురం గ్రామపంచాయతీ సీతారామపురం సచివాలయం పరిధిలో పిఎంఏవై (2021-2022)ఆవాస్ దివాస్ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి ఆవాస్య యోజన గృహ నిర్మాణ లబ్ధిదా రులకు అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా వైసీపీ మండల కన్వీనర్ చింతంరెడ్డి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పిఎంఏవై వైఎస్సార్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీ, ఎఫ్టీఓలు ఇచ్చారు. లబ్ధిదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని త్వరగా ఇంటికి మనం పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారామపురం సర్పంచ్, మండలం హౌసింగ్ ఏఈ , వర్క్ ఇన్స్పెక్టర్ ,సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, రెవెన్యూ సిబ్బంది, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది , వాలంటీర్లు గృహ నిర్మాణ లబ్ధిదారులు పాల్గొన్నారు.

127 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర- సీతారాంపురం: స్థానిక వేద గర్ల్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం నిర్వహించారు. చిన్న జీయర్ స్వామి మంగళ శాసనాలతో వికాస తరంగిణి ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య వికాస్ కార్యక్రమం జరిగింది. అనంతరం 127 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మం లో రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్, వైసీపీ రాష్ట్ర పంచా యతీ రాజ్ వింగ్ కార్యదర్శి పి.సి.అల్లూరు రాజు,ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి మాజీఎంపీపీఎస్.అబ్రహం పాల్గొన్నారు.

ఓర్వలేకే చంద్రబాబు విమర్శలు: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- ఉదయగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక అక్కస్సుతో నారా చంద్రబాబు నాయుడు విమర్శలు చేస్తున్నారని స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని బండగా నిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బిజ్జంపల్లి సచివాలయ నూతన భవన ప్రారంభోత్సవం చేసి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో చేసిన వాగ్దానాలు 95 శాతం పూర్తి చేశారని అన్నారు. సచివాలయ వ్యవస్థ అద్భుతం అని కొనియాడారు. అన్ని శాఖలను సేవలను ఒకే కార్యాలయం ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు పలు రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్ లో మన రాష్ట్రం లోని సచివాలయ వ్యవస్థ పనితీరును పరిశీలిస్తున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలతో ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. చంద్రబాబు సంస్కార హీనంగా మాట్లాడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో తనను కూడా భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యంగా ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలను కోరారు. బండగానిపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో సమస్యలను విని పరిష్కరించదగ్గవి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామానికి చెందిన వృద్ధు రాలు తనకు పెన్షన్ అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా స్పందించిన నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతికుమారి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు.

ఘన స్వాగతం

స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతి కుమారి బిజంపల్లి లో మంగళహారలతో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఘనంగా పూలమాలలు శాలువాలతో ఇరువురిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి ఐజాక్ ప్రవీణ్ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ కల్లూరు రమణారెడ్డి, మండల అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు

కోనలో బలిజ కాపు సత్రంలో నిత్యాన్నదానం

విశాలాంధ్ర- రాపూరు:పెంచలకోన పెనుశిల లక్ష్మినరసిం హ స్వామి క్షేత్రంలో ప్రతి నిత్యం బలిజ,కాపు అన్నదాన సత్రం లో మొదటి శ్రావణ శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వ హించామని, బలిజ, కాపు అన్నదాన సత్రం వ్యవస్థా పకు లు కోనేటి వేంకటనర్స య్య మనవడు సత్రం ప్రసిడెంట్ కార్య నిర్వాహకులు కోనేటి మొరళీ కృష్ణ రాయల్ తెలిపారు. రాయల్ మాట్లాడుతూ పెనుశిల లక్ష్మి నరసింహస్వామి లక్ష్మీనరసింహ స్వామి వైభోగా లను భక్తులు నేత్రానందంగా దర్శించుకున్నారు. స్వామి వార్ల ను,దర్శించుకున్న భక్తులకు రుచికరమైన భోజనం అన్నదా న సత్రంలో కమిటీ సభ్యులతో ఏర్పాట్లు చేశామని మురళి రాయల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ ఆవులు బాలరోశయ్య, చిట్వేలి మ స్తాన్ రాయల్,సెక్రటరి మల్లికా ర్జున,కమిటి సభ్యులు పాపిశెట్టి జనార్ధన్,గంగిశెట్టి వేంకటేశ్వర్లు వెలిమూరి తిరుపాల్ సాయి నరేంద్ర,నగిరి వేణు, సత్రం మే నెజర్ సాయి నరసింహులు పాల్గొన్నా రు.

ఎమ్మెల్యేను కలిసిన పేర్నాటి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: వెంకటగిరి నియోజక వర్గంలో పట్టభద్రుల ఓటర్ల నమోదును విజయ వంతంగా నిర్వహించిన మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరులోని వారి నివాసంలో వైసీపీ తూర్పు రాయలసీమ పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. వెంకటగిరి నియోజక వర్గంలో నమోదైన పట్టభద్రుల ఓటర్ల దరఖాస్తుల పరిశీలన నేటితో ముగుస్తుందని, తిరస్క రించిన పట్టభద్రుల దరఖాస్తులను తిరిగి మళ్లీ ఈనెల 23వ తేదీ నుంచి డిసెంబర్ 9వ తేదీ లోపు మరొక్కసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఆనం రామనారాయణ రెడ్డి కి ఎమ్మెల్సీ అభ్యర్థి తెలిపారు.

కర్మ క్రతువుల భవన నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని పాత మునిసిపల్ కార్యాలయ ప్రాంతంలో రూ.50 లక్షలతో నిర్మించబోవు కర్మక్రతువుల భవనానికి నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ స్థల పరిశీలన చేసి, త్వరలో భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్లు వేలూరు మహేష్, పొట్లూరి రామకృష్ణ ఆచారి, గుంజి జయలక్ష్మి, ఏ.పి. ఆగ్రో డెవలప్ మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైసీపీ నాయకులు సిద్దిక్, వందవాశి రంగా పాల్గొన్నారు.

కారు, లారీఢీ-ధ్వంసమైన కారు

-అనంతపురం వాసులకు తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర- మనుబోలు: బద్వేలు రోడ్డు వద్ద శనివారం ఉదయం కారును గూడ్స్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం ధ్వంసం కాగా కారులో ప్రయా ణిస్తున్న కుటుంబ సభ్యులు త్రుటిలో ప్రమాదం నుండి బయటపడ్డారు. అనంతపురం నుండి గూడూరుకి బంధువుల ఇంటికి వస్తుండగా ఇక్కడ ఈ ప్రమాదం జరిగింది. అంతదూరం అనంతపురం నుండి క్షేమంగా వచ్చి బద్వేల్ రోడ్డు వద్ద కారును లారీ ఢీకొనడం ఆ కుటుంబ సభ్యులకు వేదన కలిగిస్తోంది. రోడ్డు కు అడ్డంగా నిలిచిపోయిన వాహనాలనుపోలీస్ లు పక్కకు జరిపించారు . ముందు వెళ్తున్న వాహనాలు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో కారుడ్రైవర్ కూడా బ్రేక్ వేశాడు. వేగంగా వస్తున్న లారీఅదుపు తప్పి కారును ఢీ కొట్టినందున ప్రమాదం జరిగింది.

ఉత్తమ మెరైన్ జిల్లాగా నెల్లూరు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: 2021-22 సంవత్సరంలో మత్స్య సంపద ఉత్పత్తి , వ్యవస్థీకృత సమగ్రాభివృద్ధి సాధించుటలో భారతదేశంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అత్యుత్తమ ప్రతిభ చూపించినందుకు"ఉత్తమ మెరైన్ జిల్లా" గా ఎంపికైంది. మత్స్య సంపద అభివృద్ధి, ఆక్వా చెరువులు, గుంటల సేద్యము, రిజర్వాయర్లు మరియు చెరువుల్లో చేపల పునరుత్పత్తి, ఫిషింగ్ హార్బరుల నిర్మాణం, అక్వా, మెరైన్ కల్చర్ లలో సమగ్ర ఆధునిక పద్ధతులలో రొయ్యలు, చేపల సాగు, ఫిష్ లాండ్రింగ్ సెంటర్లు, ఫిషింగ్ డ్రెస్సింగ్ సెంటర్ల నిర్మాణం మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ల నిర్వహణ తదితర అంశములలో దేశంలోనే ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకు బెస్ట్ మెరైన్ జిల్లాగా మన జిల్లా ఎంపిక కావడం ఎంతో ముదావహం ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం కనుపరిచిన కృషి జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతి సూచికలు దోహదపడ్డాయి. ప్రతి సంవత్సరము నవంబర్ 21వ తేదీని "వరల్డ్ ఫిషరీస్ డే గా పరిగణింపబడుతోంది. 'బెస్ట్ మెరీన్ జిల్లా" అవార్డు కింద 3 లక్షల రూపాయల నగదు, ప్రశంసా పత్రము శాలువతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టరు కె.వి.ఎన్. చక్రధర్ బాబును యూనియన్ ఫర్ ఫిషరీస్ మంత్రి వారు స్వామి వివేకానంద ఆడిటోరియమ్, డామన్‌లో ఈ నెల 21ననెర సత్కరించనున్నారు. "నీలి విప్లవం" ద్వారా ఎకనమిక్ రివలూషన్ సాధించుటలో అవిరళ కృషి జరిపిన రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా యంత్రాంగానికి తగు ప్రోత్సాహం అందించుటకు, సముచిత గుర్తింపు పొందుటకు 'బెస్ట్ మెరీన్ జిల్లా అవార్డును కేంద్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరానికి శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను ఎంపిక చేసింది. మత్స్యకారుల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు జిల్లా యంత్రాంగం సాధించిన ప్రగతికి దేశస్థాయిలో తగిన గుర్తింపు ఈ అవార్డు ద్వారా లభించింది.

మండలంలో టీడీపీ మాట మంతి

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మండలంలో టీడీపీ మాట మంతి కార్యక్రమాన్ని ని ర్వహించిందని రాపూ రు టిడిపి మండల టీడీపీ అధ్యక్షులు దందోలు వేంకటేశ్వర రెడ్డి తెలి పారు. ఈ సందర్భంగా దం దోలు మాట్లాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశా ల మేరకు, వెంకటగిరి నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు కురు గొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో తిరుపతి పార్లమెంటు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉషా, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్నాటి వర లక్ష్మీ ,రాపూరుమండలమహిళా అధ్యక్షురాలు రమణమ్మ మరి యు పార్లమెంట్ మహిళా నా యకులు తో కలసి, రాపూరు మండలంలోని కంబాలపల్లి, ఆదురుపల్లి, సంక్రాంతి పల్లి, గ్రామాల్లో "మాట మంతి" కార్య క్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున మహిళలు, రాపూరు తిరుపతి పార్లమెంటు అధికారి ప్రతినిధి నువ్వుల శి రామకృష్ణ ,తిరుపతిపార్లమెంటు ఉపాధ్యక్షులు కొండ్లపూడి రాఘవరెడ్డి, తిరుపతి పార్లమెం టు మైనారిటీ ఉపాధ్యక్షులు ఎస్.కె ముక్తియార్, రాపూరు మండల రైతు అధ్యక్షులు నీలం పూర్ణచంద్రారెడ్డి, కమ్మలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు పత్తి పా టి రాజశేఖర్, సర్పంచి జంగం నాయుడు , సంక్రాంతిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు సర్వేపల్లి కోటయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమయ్య పాల్గొన్నారు.

పామాయిల్ పంట సాగుతో అధిక లాభాలు పొందండి: మంత్రి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే పామాయిల్ సాగుపై రైతులు మొగ్గు చూపి మంచి లాభాలు పొందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం పొదలకూరు మండలం ప్రభగిరిపట్నంలో జాతీయ ఆహార భద్రత మిషన్ - ఆయిల్ ఫామ్ పథకంలో భాగంగా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మంత్రి మొక్కలు నాటీ పామాయిల్ సాగును ప్రారంభించారు. పామాయిల్ మొక్కలకు ఎంతో డిమాండ్ ఉన్నప్పటికీ మంత్రి ప్రత్యేక చొరవతో తూర్పుగోదావరి జిల్లా నుంచి జిల్లాకు తెప్పించి సబ్సిడీపై రైతులకు అందజేయడం పట్ల రైతులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రైతుల ధోరణిలో మార్పు రావాలని, అధిక లాభాలను ఇచ్చే వాణిజ్య పంటలపై దృష్టి పెట్టాలన్నారు. సాధారణంగా వేసే పంటలకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ పంటను సాగు చేయాలని, ఒక ఎకరాకు సుమారు నాలుగు లక్షల వరకు లాభం వస్తుందని మంత్రి వివరించారు. ఈ మొక్కలను రైతులకు సబ్సిడీపై అందజేస్తున్నామని, స్వదేశీ మొక్కలకు 20వేలు, విదేశీ మొక్కలకు రూ. 29వేలు ఒక హెక్టార్ కు రాయితీ లభిస్తుందన్నారు. వ్యవసాయ రంగంలో ముఖ్యమంత్రి తీసుకొచ్చిన విప్లవాత్మమైన మార్పులతో అన్నదాతకు అన్ని విధాల మేలు జరుగుతుందన్నారు. త్వరలోనే డ్రోన్ టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొస్తున్నామని, 50 శాతం సబ్సిడీతో రైతులకు డ్రోన్లు అందిస్తామని, దీంతో మందు పిచికారి సమయంలో వ్యవసాయ ఖర్చులు చాలా వరకు తగ్గుతాయన్నారు. నానో యూరియాను రైతులకు పరిచయం చేశామని, మరో 12 రకాల కొత్త వరి వంగడాలను ప్రవేశపెట్టామని, వీటికి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఇప్పటికే ఉచిత పంటల బీమా కింద 6,500 కోట్ల రూపాయలను ముఖ్యమంత్రి విడుదల చేశారని చెప్పారు. వైయస్సార్ యంత్ర సేవా పథకం ద్వారా రైతులకు అవసరమైన పరికరాలను వారికి నచ్చిన డీలర్ల వద్ద, వారికి నచ్చిన పరికరాలను కొనుగోలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించడంతోపాటు రాయితీ నగదును వారి ఖాతాలకు జమ చేస్తున్నట్లు చెప్పారు. రైతుకు అన్ని విధాల అండగా ఉంటూ వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులకు ముఖ్యమంత్రి శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్క రైతు కూడా పామాయిల్ మొక్కల సాగు పట్ల ఆసక్తి చూపి అధిక లాభాలు పొందాలని, రైతులకు అన్ని విధాల ప్రోత్సాహకం అందిస్తామని మంత్రి ఈ సందర్భంగా చెప్పారు. అనంతరం సబ్సిడీపై పామ్ ఆయిల్ మొక్కలకు సంబంధించిన మంజూరు పత్రాలను, తైవాన్ స్ప్రేయర్లను రైతులకు మంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఏపీఎంఐపీ పిడి శ్రీనివాసులు, తహశీల్దార్ ప్రసాద్, వ్యవసాయ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

25, 26న హలో విద్యార్థి..నిరుద్యోగులారా...చలో పార్లమెంట్ మార్చ్

- ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయాలి
- ఏపీపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు సరికాదు
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు పట్టణంలోని సంతపేట వద్ద గల స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 25, 26 న ఢిల్లీలో జరగబోయే పార్లమెంట్ మార్చ్ జయప్రదం చేయాలని కోరుతూ రౌ ండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథి ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో గత 8 సంవత్సరాలుగా పాలన కొనసాగిస్తూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విద్యారంగాన్ని నాశనం చేయడానికి, విద్యా కాషాయకరణ, విద్యా ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలో భాగంగానే ఆగమేఘాల మీద నూతన జాతీయ విద్యా విధానాన్ని (ఎన్ఇపి 2020)ని తీసుకొని వచ్చి చిన్న వయసులో ఉన్న విద్యార్థులకు తమ మెదడులోకి మతోన్మాద భావాలను ఎక్కించడానికి,ఈ దేశంలో మత ఘర్షణలను పెంచి పోషించడానికి ముందుగానే విద్యార్థులను తయారు చేసు కోవ డానికి నూతన జాతీయ విద్యా విధానం పేరుతో చిలక పంచాంగం, జ్యోతిష్యం, పురా ణాలు, పురోహితం, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలను అర్పించిన వారి చరిత్రను ఎత్తివేసి, దేశ స్వాతంత్ర్య ఉద్యమ ద్రోహుల చరిత్రలకు సంబంధించిన అంశాలను పాఠ్యాం శాలలో చేర్చడానికి కుట్ర పన్నుతోందని, గత ఎనిమిది సంవత్సరాల క్రితమే అధికారంలోకి రాక మునుపు ప్రతి ఏటా నిరుద్యోగ లోకానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మాట ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమైన చర్య అని అందుకోసమే తక్షణమే ఈ దేశంలో భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమలు చేసి దేశంలో ఖాళీగా ఉన్న అన్ని శాఖల్లో పోస్టులు భర్తీ చేయడానికి ఆలోచన చేయాలని,విభజన హామీల్లో భాగంగా మన రాష్ట్రానికి ఇవ్వాల్సిన 10 జాతీయ విశ్వ విద్యా లయాలను తక్షణమే ఏర్పా టు చేయడానికి నిధులను మంజూ రు చేయాలని, డిమాండ్ చేస్తూ ఈనెల 25, 26 న ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగే చలో ఢిల్లీలో విద్యార్థిని విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా లని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మున్నా, టి.యస్.యస్.ఎఫ్. నగర అధ్యక్షుడు ఆషిక్,ఏ.పి.విద్యార్థి జెఏసి రాష్ట్ర అధ్యక్షుడు పి.ఆదిత్య సాయి,నవ్యాంధ్ర జెఏసి లీలామోహన్, ఏపిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి చైతన్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పవన్ కిశోర్,నగర అధ్యక్ష కార్యదర్శులు శివమ్ , వరుణ్ జిల్లా నాయకులు ప్రసాద్, అక్షయ్, గిరి, జమాల్, నాయబ్ భాషా, ఏఐవైఎఫ్ నాయకులు వి.మధు,గౌస్,మధు పాల్గొన్నారు.

విద్యార్థుల విహార యాత్రలో విషాదం

విశాలాంధ్ర- రాపూరు: రాపూరుటు రాజంపేట రూట్లో రాపూరు నుండి 7వ కిలోమీటర్ నుండి రెండు కిలో మీటర్ల లోపల సిద్ధ లేశ్వర కోనలోని జలపాతంలో గూడూరు ఇంజనేరింగ్ కాలేజి విద్యార్థులు ఆరుగురు విహార యా త్రకు వెళ్లారు. జలపాతంలో ఈత కు వెళ్ళగా వెంకట కళ్యాణ్ అనే విద్యార్థి గల్లంతు కావడం తో రాపూరు పోలీసు స్టేషనలో ఫిర్యాదు చేయడం తో ఎస్ఐ క్రాంతి కుమార్ సిబ్బందితో యువకుడు వెంకట కళ్యాణ్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపటారు. చివరకు వెంకట కళ్యాణ్ మృత దేహం ల భ్యం అయింది. మృతదేహాన్ని రాపూరుకు తర లించారు.

దారి వివాదం పరిశీలించిన లోకాయుక్త డిడిఐ

విశాలాంధ్ర- అనుమసముద్రంపేట: ఏఎస్పేట దర్గా సెంటర్ సమీపంలో నేలకొన్న దారి వివాదం లో ఏపీ లోకాయుక్త డిప్యూటీ డైరెక్టర్ ఇన్వెస్టిగేషన్ అధికారి గంగరాజు శనివారం స్థానిక అధికా రులతో కలిసి పరిశీలించారు. ఎఎస్ పేటకు చెందిన రహమతున్నీ స పక్క దుకాణం వాళ్ళ బల్లలు , టీ దుకాణం పెట్టి రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని లోకాయుక్త కు ఫిర్యాదు చేశారు. స్థానిక అధికారులు ద్వారా న్యాయం జరగలేదని ఆమె చేసిన ఫిర్యాదు మేరకు శనివారం లోకాయుక్త ఇన్వెస్టిగేషన్ అధికారి గంగరాజు ఏ ఎస్ పేట తహసిల్దార్ సుభద్ర, ఎంపీడీవో ఏం భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ముజీబ్, మండల సర్వే యర్ రాజా లతో కలిసి వివాదాస్పద స్థలం పరిశీలించారు. అక్కడ ఇరువర్గాల వాదనలను విన్నారు. పరిస్థితిని తెలుసుకున్నారు. ఆ మేరకు ఆయన స్టేట్మెంట్ నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ సంయమనంపాటించి గొడవలు లేకుండా సమస్య లను సామరస్యంగా పరిష్కరించు కోవాలని సూచించారు. అలా సర్దుకుపోకుంటే అధికారి కంగా తమ పని తాము చేస్తామని తెలిపారు. అనంతరం ఆయన శ్రీ హజరత్ సయ్యద్ కాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను సందర్శించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు మండల కో ఆప్షన్ సయ్యద్ సంధాని భాష, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: సొసైటీ ఫర్ ది అడ్వాన్సుమెంట్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) దర్గా మిట్ట, నెల్లూరులో గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు "మైండ్ పవర్ స్టడీ టెక్నిక్స్" అనే అంశం మీద డాక్టరు ఓ. శేషయ్య, పి.బి.ఆర్ విట్స్ ఇంజనీరింగ్ కాలేజ్, కావలి, లైబ్రేరియన్ మాటాడారు. విద్యార్థులకు జ్ఞాపకశక్తిని ఎలా పెంపొందించుకోవాలి రెగ్యులర్ స్టడీస్ లో వాటిని ఎలా అప్లై చేయాలి అనేటువంటి పలు రకాల టెక్నిక్స్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సవివరంగా తెలిపారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేయడంతో పాటు సర్టిఫికెట్స్ కూడా అందించారు. ఈ కార్యక్రమంలో శాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్ ఈ. కిరణ్ కుమార్, సెక్రటరీ పి. విజయ మహేష్ కోశాధికారి మస్తానయ్య, కమిటీ అడ్వైజర్స్ డాక్టర్. ఎస్. ప్రభాకర్, డాక్టర్. సి హెచ్ నారాయణ రెడ్డి, రఘురాం, ఇతర సభ్యులు, పుస్తక పఠనం ఆవశ్యకతను విద్యార్థులతో, గ్రంథ పాలకులుగా తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ఎంతో సహ కారం అందించిన పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు బి.లక్ష్మీ ప్రసన్నకి, ఉపాధ్యాయులకు విద్యార్థులకు కమిటీ ధన్యవాదాలు తెలిపారు.

రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదానం

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు దాసరి రాజేం ద్రప్రసాద్ జన్మదినం సందర్భంగా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో స్వచ్ఛంద రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డెంగ్యూ, మలేరి యా ,తదితర విష జ్వరాలు వస్తున్న ఈ తరుణంలో రోగులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం ప్లేట్లెట్స్ తదితర బ్లడ్ బ్యాంక్ కాంపోనెంట్స్ ను ఉదారంగా దానం చేసి సహపాటి మనుషుల ప్రాణాలను కాపాడేందుకు దోహదం చేయాలని కోరారు.

అంతర్జాతీయ బాలల హక్కులపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- నెల్లూరు: కొండాయపాళెం లోని నగర పాలక ప్రాథమిక పాఠశాల లో శనివారం అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యం భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచుకోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచు కోవా లన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు బాలల హక్కుల పై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బాలల హక్కుల పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత సాంఘిక సంక్షేమ అధికారి పటేల్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఓవెల్ 14 స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని డిఈఓకి వినతి

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని డైకాస్ రోడ్ ఓవెల్ 14 స్కూల్ నందు ఎంక్వయిరీ లో ఉన్న డీఈవో కలిసి ఆ స్కూల్లో ఫోర్త్ క్లాస్ విద్యార్థినిపై జరిగిన ఘటనపై నిష్పక్షపాతంగా ఎంక్వ యిరీ చేసి ఆ స్కూల్ గుర్తింపుని వెంటనే రద్దుచేసి బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో డీఈఓకి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ఘటన జరిగి పది రోజులు కావస్తున్న నిందితుల్ని ఇంతవరకు అరెస్టు చేయకపోవడంలో ఆంతరమేమిటో చెప్పాల్సిన అవసరం ఉందని ప్రశ్నించారు. ఆ స్కూల్లో చదువుతున్న 950 మంది విద్యార్థులు భవిష్యత్ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని వారి భవిష్యత్తును కాపాడవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారుల మీద ఉందని విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం లనే ఈ విధంగా జరిగిందని ఈ సమస్యకు పరిష్కార మార్గం త్వరగా చూపించాలని డిమాండ్ చేశారు. పై కార్యక్రమంలో ఏపీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి ఆదిత్య సాయి హ్యూమన్ రైట్స్ నాయకుల సంజయ్ బీసీ ఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఉల్లిపాయల మురళీకృష్ణ యాదవ్ నవ్యాంధ్ర విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. లీలా మోహన్ పాల్గొన్నారు.

గంధ మహోత్సవానికి మేకపాటి విరాళం

విశాలాంధ్ర- ఉదయగిరి: స్థానిక మహబూబ్ సుభాని దర్గా గంధ మహోత్సవం ఆదివారం జరుగును ఈ గంధ మహోత్సవానికి స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి 60 వేల రూపాయలు విరాళం ఇచ్చారు. ఈ మహోత్సవంలో హవాలి ఏర్పాటు కోసం విరాళం ఇచ్చినట్లు తెలిపారు ముస్లిం సోదరులకు గంధ మహోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో తహలీల్ ఫాతేహ ఉత్సవం

ముగిసిన గంధోత్సవాలు

విశాలాంధ్ర- అనువసముద్రంపేట: పేటలో వెలసిన గౌస్ మోహిద్దీన్ షా ఖాద్రి మూడవ గంధ మహోత్సవం లో భాగంగా మూడ వ రోజున తహలీల్ ఫా తేహ ఉత్సవం శనివా రం ఘనంగా నిర్వహించారు. దర్గా పీఠాధిపతి ఉప పీఠాధిపతి అయిన ఎస్ జి ఎస్ హాఫీజ్ పాషా, జునేద్ పాషా ఆధ్వర్యంలో ఉత్సవం నిర్వ హించారు. స్థానిక మహల్ లో గంధం సుగంధ ద్రవ్యాలతో కలిపి ఉప పీఠాధిపతి తలపై ఉంచుకొని బయలుదేరారు. ఫకీరుల దప్పు వాయి ద్యాలు బాణాసంచ పేలుళ్ల నవరంగ్ మేళాలు మధ్య గంధం దర్గాకు తీసుకువెళ్లారు. గౌస్ మోహిద్దీన్ దర్గా వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదిక వద్ద తహలీల్ ఫాతేహ నిర్వహించారు. ఫకీరుల విన్యాసాలు గాయకుల కీర్తనల మధ్య భక్తులు చదివింపుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌస్ మొహిద్దిన్ షా ఖాద్రి వారి గంధోత్సవాలు ముగిశాయని ప్రక టించారు. ఇతను భక్తులు పాల్గొని హజ్రత్ వారిని దర్శించుకున్నారు. లలో ఈ కార్యక్ర మంలో పీఠాధిపతి ఉపపీఠాధిపతి వారి సోదరులు భక్తులు ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యనిర్వహణాధికారిని కలిసిన పిఎసిఎస్ చైర్ పర్సన్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్యనిర్వహ ణాధి కారిని పెద్ద చెరుకూరు పి.ఎ.సి.ఎస్ చైర్ పర్సన్ మనుబోలు రామ్మోహన్ రెడ్డి, మాజీ చైర్ పర్సన్ పలగాని ప్రశాంత్ కుమార్ రెడ్డి, సంఘ సి.ఇ.ఓ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్థానిక కొవూరు వైకెఆర్ అండ్ కె గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఆధ్వ ర్యంలో 55 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా ట్రాన్స్ ఫర్మేషన్ (పరివర్తన) అనే అంశం మీద అతిథి ఉపన్యాసం నిర్వహించినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ ప్రసూన అధ్యక్షత వహిం చి విద్యార్థులను ఉద్దేశించి మాట్లా డుతూ విద్యార్థులు ఆదర్శవంతం వ్యక్తుల జీవిత చరిత్ర లను చద వడం వలన ఉన్నతమైన ఆదర్శాలను అలవరచు కోవాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాంప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న నాటినుంచే యోగ ,ఆసనాలు చేయడం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యంతో పాటు జ్ఞాపకశక్తని పెంపొందిం చుకో వచ్చన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన వక్త డాక్టర్ ఒ.శేషయ్య మాట్లడుతూ ఉన్న స్థితి నుండి ఉన్నతమైన స్థితికి పరివర్తన చెందాల్సిన ప్రధానంగా కల, లష్యం, క్రమశిక్షణ, విశ్వాసం, బాధ్యత, ఆరోగ్యం ప్రధాన మైనవని, వివేకా నంద, గాంధి అంబేద్కర్ అబ్దుల్ కలాం లాంటి ఎందరో మహను భావులు తమ జీవితాలలో ఈ అంశాలను పాటించి ఎంతో ఉన్నత స్థితికి ఎదిగారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డాక్టర్ నరమాల ప్రభాకర్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మరుగుదొడ్ల దినోత్సవ ర్యాలీ

విశాలాంధ్ర- ఉదయగిరి: అంతర్జా తీయ మరుగుదొడ్ల దినోత్స వం సందర్భంగా శనివారం పట్టణంలోని రంగనాయకుల స్వామి దేవాలయం సమీపం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగు దొడ్లను ఉపయోగిం చుకో వాలన్నారు. తద్వారా అంటు రోగాలు నుంచి కాపాడు కోవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. బహిరంగ మలవిసర్జన అనాగరికం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ షేక్ ముర్తుజా హుస్సేన్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర- మనుబోలు: అంతర్జా తీయ మరుగుదొడ్ల దినోత్సవం సంద ర్భం గా శనివారం మనుబోలులో ఎంపీడీవో గండవరపు వెంకటేశ్వర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బహిరంగమల విసర్జన వల్ల అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మన ఆరోగ్యాన్ని కాపా డుకో వాలంటే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకోవాలని సందర్భంగా తెలియజేశారు. తద్వారా అంట రోగాల నుంచి కాపాడుకోవచ్చన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని ప్రజల కు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకట రమణ, కంచి మణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రమణమ్మ రంగమ్మ, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏసీ బస్సు షెల్టర్లకు మరమ్మతులు చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నిరుప యోగంగా ఉన్న ఏసీ బస్సు షెల్టర్లు బాగు చేయాని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని సీపీఐ నాయకులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సిరాజ్ మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గం లో ఏసీ బస్ షెల్టర్లు ఉన్నాయని అవి దాదాపు మూడు సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉంటూ జూదగాళ్లకు, తాగుబోతులకు వివిధ కార్యకలాపాలకు అడ్డగా మారిపోయాయని, దీన్ని బాగు చేసి ప్రయాణికులకు అందించాలని రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఒక వారం రోజుల్లో బస్సు షెల్టర్లకు మరమ్మతులు చేసి ప్రయాణికులకు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టి. గోపాల్, మున్నా, మధు, గయాజ్ పాల్గొన్నారు.

వికాస్ హైస్కూలులో ఘనంగా యాపిల్ ఫెస్ట్

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: స్థానిక బాలాజీ నగర్‌లోని వికాస్ హైస్కూలులో యాపిల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. ఏ సందర్భంగా పాఠ శాల విద్యార్థులు యాపిల్ పండు లో వుండే విట మిన్స్, రోగ నిరోధక శక్తి ఎలా పెరుగు తుందో స్పీచ్, డాన్సులతో వివరించారు. పాఠ శాల డైరెక్టర్ కర్తం ప్రతాప్ రెడ్డి విద్యార్థుల యాపిల్ స్పీచ్, డాన్స్ ఎంతగానో సులభంగా అర్థం చేసుకోవచ్చన్నారు. వికాస్ విద్యార్థులు చేసిన యాపిల్ ఎక్జిబిషన్ ఆకట్టు కున్నాయి. యాపిల్ డ్రెస్సులో విద్యార్థులు చూడ ముచ్చటగా అలరించారు .ఈ కార్యక్రమాలు పాఠశాల ప్రిన్సిపాల్ కర్తం జ్యోతి ప్రతాప్ ఆధ్వర్యంలో జరిగాయి.

ఇందిరా గాంధీకి నివాళులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105 వ జయంతి సందర్భంగా నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చేవూరు దేవ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్టాండ్‌లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేవకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ నాయకులు నగరం లోని బొల్లినేని హాస్పిటల్ సెంటర్,స్టోన్ హౌస్ పేట లోని ఆమె విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు సివి శేషారెడ్డి ,ఉడతా వెంకట్రావు, రెల్ల సురేష్ బాబు, ఏటూరి శ్రీనివాస్ రెడ్డి,బాల సుధాకర్,ఫయాజ్, గణేష్ బాబు, అల్లావుద్దీన్, హుస్సేన్ భాషా, పవన్ కుమార్, కిషోర్, రాజేష్ రెడ్డి,మా బాషా, బ్రహ్మయ్య ఫైజుల్ల పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: నెల్లూరు రూరల్ జనసేన 33 వ డివిజన్ కమిటీ ఇన్‌చార్జ్ మనీషా ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లైంగిక వేధింపులకు గురైన పేద బాలిక విషయంలో బాధితురాలికి జనసేన తరఫున అండగా నిలబడి నిందితున్ని అరెస్టు చేయించిన కమిటీ లీగల్ కమిటీ సభ్యురాలు సుభాషినికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,కృష్ణ పెన్నా జిల్లాల మహిళా కోఆర్డినేటర్ కోలా విజయలక్ష్మి,జిల్లా కార్యదర్శులు ఆలియా,సావిత్రి,రాధమ్మ, మహిళా నాయకురాళ్లు కృష్ణవేణి, కస్తూరి, సుజాతమనీషా,జిల్లా కార్యదర్శులు పూసల మల్లేశ్వర రావు, ప్రశాంత్ గౌడ్,స్థానిక జనసేన నాయకులు రాజా శంకర్, జన సైనికులు పాల్గొన్నారు.

అన్నదానంకి 13 క్వింటాళ్ల బియ్యం విరాళం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ప్రతి శనివారం జరుగుతున్న అన్నదాన కార్యక్రమానికి లింగసంద్ర మండలం లింగసముద్రం పంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామస్తులు బియ్యం అందజేయాలని అనుకున్నారు. కార్తీకమాసంలో స్వామివారికి అన్నదాన కార్యక్రమానికి బియ్యం అందిం చాలని నిర్ణయించుకున్నారు. కార్తీకమాసం చివరి శనివారం కావడంతో గ్రామస్తులు 25 కేజీలు 51 బస్తాలను సేకరించి మాలకొండకు తరలించారు లక్షల మందికి అన్నదాన కార్యక్రమం ద్వారా భోజనం అందిస్తున్న కార్యక్రమానికి తమ వంతు సహకారం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు.ఈ బియ్యంబస్తాలను ఆలయకార్యనిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు కు అందజేయడం జరిగిందని వారు తెలిపారు ఈ విధంగా తమకు అవకాశం కలగడం శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆశీస్సులేనని ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు ఉపయోగించాలి

విశాలాంధ్ర- సీతారాంపురం: ప్రజలు తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్ల నే వాడాలని మారం రెడ్డి పల్లి సర్పంచి గాజులపల్లి భారతి చంద్ రెడ్డి సూచించారు.శనివారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా వారు మారం రెడ్డి పల్లి గ్రామం నందు ప్రజలకు అవగాహన కల్పించి అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక కుటుంబము వ్యక్తి గత మరుగుదొడ్లను వినియోగించడం ద్వారా కుటుంబ మరియు సమాజ ఆరోగ్యం పెంపొందించుటకు సహకరించిన వారవుతారన్నారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ పై ప్రపంచ మంతా దృష్టిసారించిన సందర్భంలో మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. క్రమం తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించడం వలన మలేరియా వంటి వ్యాధుల ను అరికట్టవచ్చన్నారు.

అంకితభావంతో సమస్యలు పరిష్కారం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: గ్రామాలలో సమస్యలు పరిష్కరించేందుకు అర్హులైన ప్రతి ఒక్కరికీ అంకితభావంతో పనిచేసి ప్రజల సమస్యలు పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు.శనివారం మండలం లోని చుండి సచివాలయ పరిధిలోని కాకర్లపాలెంలో రొండవరోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.కాకర్లపాలెం లో బెల్ట్ షాప్ ఉందని దానిని తొలగించాలని ఓ మహిళ యంఎల్ ఏ దృష్టి కి తీసుకొని వచ్చారు. స్పందించిన యంఎల్ ఏ సమస్యను పరిష్కరించాలన్నారు. ఆత్మకూరి అనంతమ్మ తను వికలాంగుల రాలుని ట్రై సైకిల్ మంజూరు చేయించాలని కోరారు. చౌడబోయిన పెదగంగయ్య పొలంలోకి పోవుటకు కొంతమంది దారిని మూసేశారని దారి సమస్యకు పరిష్కారం చూపించాలని యంఎల్ ఏ దృష్టికి తీసుకొని వచ్చారు. స్పందించిన యంఎల్ ఏ తహశీల్దార్ ను పిలిసి సమస్య ను పరిష్కరించాలన్నారు. కొంత మంది సిమెంట్ రోడ్లు కు సైడు కాలువలు కావాలని ,ఇళ్ల స్థలాలు ఇప్పించాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను పిలిపించి గుర్తించిన సమస్యలను వారం లోగా పరిష్కరిం చాలన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని చెప్పారు.అర్హులు అయిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలన్నారు. సచివాలయ సిబ్బంది సచివాలయం వద్ద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామంలోని సమస్యలు పరిష్కరించి సమన్వయం తో పని చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి ఇంటూరి భారతి, యంపీపీ పొనుగోటి మౌనిక,తహసీల్దార్ సుందరమ్మ,యస్ ఐ వి వెంకటేశ్వర్లు,ఎంపీడీవో రఫిక్ అహ్మద్, మండల వ్యవసాయ అధికారి హేమంత్ భరత్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు,ఆర్.ఐ.నర్సయ్య, మండల సలహాదారు ఇంటూరి హరిబాబు,సర్పంచ్ లు ఇరుపని సతీష్,దేగా వెంకటేశ్వర్లు, ఓబులు కొండయ్య, వింజం వెంకటేశ్వర్లు,చుండి ఉపసర్పంచ్ తాడిబోయిన చిరంజీవి, యంపిటిసీలు చింతలపూడి రవీంద్ర, యానాది,నాయకులుఇరుపని అంజయ్య, పూలిగుంట మాల్యాద్రి,మాజీ సర్పంచ్ సంజీవి రెడ్డి,నరేంద్ర రెడ్డి, తిరుపతి రెడ్డి,అనుమోలు వెంకటేశ్వర్లు,పరిటాల వీరాస్వా మి, వలంటీర్లు,వైసీపీ నాయకులు, మండలంలోని రేషన్ డీలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టలు విద్యార్థులను ఆదుకోవాలి: టీడీపీ

విశాలాంధ్రబ్యూరో- నెల్లూరు: 'చలి తో, అర్ధాకలితో అలమటిస్తున్న హాస్టల్ విద్యార్థులను జగన్మోహన్ రెడ్డి ఆదుకోవాలి..మీరు కల కంటు న్న అందమైన హాస్టల్ భవనాలను తీరిగ్గా నిర్మించుకోండి.. ముందు వారిని ఆదుకోండి..' అంటూ టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లు రెడ్డి, తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్రుల్లా ఆధ్వర్యంలో టీడీపీ జిల్లా కార్యాలయం లో 'సంక్షేమ హాస్టల్ పోరు బాట' పోస్టర్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి ముఖ్య అతిథి గా పాల్గొని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలనలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులు పౌష్టిక, నాణ్యమైన ఆహారానికి దూర మయ్యారన్నారు. చాలీ చాలని మెస్ ఛార్జీలతో కడుపు మాడ్చుకుంటున్నారని, దుప్పట్లు లేక చలికి వణుకుతూ విద్యార్థులు ఆర్తనాదాలు పెడుతున్నా వైసీపీ ప్రభుత్వం లో కనీస చలనం లేదన్నారు. దుప్పట్లు కూడా ఇవ్వలేని దుస్థితి లో వైసీపీ ప్రభుత్వం ఉందన్నారు. అందమైన భవనాల మాటేమో గానీ ముందు ఆకలితో నకనకలాడుతున్న విద్యార్థులకు కడుపునిండా భోజనం పెట్టండి, వేసు కునేందుకు దుస్తులు, కప్పుకోవడానికి దుప్పట్లు ఇవ్వాలని కోరారు. వారానికి 3 రోజులు చికెన్ తో కూడిన భోజనం ను సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు అందించిన ఘనత ఒక్క టీడీపీ ప్రభుత్వానిదే అన్నారు. పెరిగే నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను ప్రతి ఏడాది పెంచాలని గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీవో 82 ను వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. మూడేళ్లుగా మెస్ కాస్మోటిక్ చార్జీలను వైసీపీ ప్రభుత్వం పెంచింది లేదు. నాడు - నేడు కింద అందమైన భవనాలు కట్టిస్తామని బూటకపు వాగ్దానాలు చేయడం కాదని, టిడిపి ప్రభుత్వ హయాంలో హాస్టల్స్ సంక్షేమంను వైసీపీ హ యాంలో హాస్టల్స్ దుస్థితి తో పోల్చుతూ నాడు - నేడు నిర్వహించాలని కోరారు. హాస్టళ్లు ప్రారంభించి ఐదు నెలలు గడిచినా విద్యా ర్థులకు ఇంత వరకూ యూనిఫారం లు, దుప్పట్లు, కార్పెట్లు ఇవ్వలేదన్నారు. దుప్పట్లు లేక గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యార్థులు చలికి వణుకుతున్నారన్నారు. గత మూడు సంవత్స రాలుగా హాస్టల్ భవనాలకు మరమ్మతులు చేయక పోవడంతో హాస్టల్ భవనాలు వర్షాలకు ఉరుస్తూ ఉండటంతో వర్షానికి తడుస్తూ విద్యార్థులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అన్నారు. గత నాలుగు నెలలుగా మెస్ ఛార్జీల బిల్లులు రాకపోవడంతో వార్డెన్లు అప్పులు చేసి విద్యార్థులకు భోజనం పెడు తున్నారు. ప్రభుత్వం వెంటనే మెస్ బిల్లుల బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు షేక్ వసీం, రమేష్ రెడ్డి, వెంకయ్య, నవీన్ కుమార్, నౌషాద్, రవీంద్ర, సురేష్, మాచర్ల.తేజ, సుధీర్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.